
# రాబందూ గాలివానా

-ఎం.వి.వి. సత్యనారాయణ



అతడు తన ఆఫీస్ వైపు రావడం కిటికీలోంచి చూశాడు బాబూలాల్. నిర్ఘాంతపోయాడు కూడా. అతడు తిరిగి తనని కలుసుకుంటాడని వూహించలేకపోయాడు బాబూలాల్. తనని కలుసుకోలేనంత బలమైన షాక్ యిచ్చాడు బాబూలాల్. అదంతా మర్చిపోయాడా ఫూల్! సిగ్గులేని మనిషని! సిగ్గులేని మనిషి! ఆరు నెలల తర్వాత దిగబడ్డాడు.

స్వింగ్ డోర్స్ తట్టి, "మే ఐ కమిన్ సర్?" అన్నాడు.

"తప్పకుండా" అన్నాడు బాబూలాల్.

అతడు లోపలికొచ్చాడు.

పెద్ద టేబులు కవతల ఎగ్జిక్యూటివ్ ఛెయిర్‌లో కూర్చున్న బాబూలాల్‌ని విష్ చేశాడు.

"ప్లీజ్..." తన బల్లకటుప్రక్క ఉన్న కుర్చీల్లో ఒక దాన్ని ఆఫర్ చేశాడు బాబూలాల్.

అతడు వినయంగా సర్దుకు కూర్చున్నాడు.

"చెప్పండి..." అన్నాడు బాబూలాల్ సంశయాత్మకంగా.

"నన్ను సంగమేష్ అంటారు. మీతో పనుండి వచ్చాను" అన్నాడతను.

"అయ్యో... బలేవారే... మీరు నాకు గుర్తు లేకపోవడమేమిటి! ఇంతకుముందు మనం 'ఫలానా పిక్చర్స్' వారి ఆఫీసులో కలిశాం. ఒక సబ్జెక్ట్ డిస్కషన్‌లో కూడా కూర్చున్నాం."

సంగమేష్ వినయ పూర్వకంగా తలూపి, అంతులేని ఆనందం కళ్లలో నింపుకొంటూ, "మీకింకా నేను గుర్తుండటమే నా అదృష్టం సార్! మీరు మర్చిపోయి వుంటారనుకున్నాను" అన్నాడు.

తల అటూ యిటూ అస్తవ్యస్తంగా వూపి, "చెప్పండి. ఏం పనిమీద వచ్చారు!" అన్నాడు బాబూలాల్.

"ఒక సబ్జెక్ట్ వుంది. డిస్కస్ చెయ్యాలని వచ్చాను. మీకు తీరిక వుందా?"

"ష్యూర్..."

సంగమేష్ తన షర్ట్ జేబులోంచి నాలుగు మడతల కాగితాలు తీశాడు. బల్లమీద పరిచాడు.

బాబూలాల్ తన వైపు టేబులు క్రింద తడిమి స్విచ్ నొక్కాడు. సంగమేష్ కూర్చున్న వైపు మైక్ పనిచెయ్యడం మొదలుపెట్టింది.

"ఎంత బుద్ధిలేని వాడివిరా సంగమేష్!" వెటకారంగా నవ్వుకున్నాడు బాబూలాల్.

ఎందుకంటే అతడి మనస్సు ఒక్క లిప్తపాటులో ఫ్లాష్ బాక్‌ని నెమరువేసింది. దాని కథాకమామీషు ఏమంటే-

"ఎంత బుద్ధిలేని వాడండీ... ఈ రైటర్! ఏం చెబుతామని దిగిపోతారండీ ఫీల్డ్‌కి!" అన్నాడు బాబూలాల్.

స్టార్ ప్రొడ్యూసర్ ఏమిటన్నట్టు చూశాడు.

"బొత్తిగా చందమామ కథలు చెబుతారండీ. ఆరు కోట్ల రూపాయల బడ్జెట్. ఇలాంటి కథ పట్టుకుని షూటింగ్‌కి బయల్దేరామనుకోండి- ఇక అంతే సంగతులు!"

"కథ మరీ అంత దరిద్రంగా వుందా!"

"మహప్రభూ... దరిద్రం అనకండి. ఒక్క సీన్‌లో కూడా కారెక్టర్ ఎలివేట్ కాదండి!"

"కాని అతడి మీద మంచి అభిప్రాయం చెప్పాడే పల్లంరాజు. సరుకు దిట్టంగా ఉన్నవాడని."

"సరుకా, నా బొందా సార్! అతుకుల బొంత కథ పట్టుకుని ఎందుకు సార్ మన ప్రాణాలు తీస్తారు ఇలాంటి రచయితలంతా!"

"స్టోరీ లైన్ చెప్పండి. అతడేం చెప్పాడో-"

"ఒక హీరో అటండీ... వాళ్ల నాన్న గవర్నమెంట్ హాస్పిటల్లో పనిచేస్తాడటండీ. దొంగతనంగా మందులు తెచ్చుకుని బయట అమ్ముకుంటాడట. హీరో తన తండ్రిని ఈ విషయంలో వ్యతిరేకిస్తాడు. హీరో చదువంతా మందుల దొంగతనంతోనే జరిగిందని చెబుతాడు తండ్రి. అదే నిజమైతే తన కలాంటి చదువుతో పనిలేదని ఇల్లు వదిలిపెట్టి బయల్దేరాడు హీరో. హీరోయిన్ ఫాదర్ వద్ద కారు డ్రయివర్‌గా పనికి కుదురుతాడు. అతడంటే హీరోయిన్‌కి సదభిప్రాయం లేదు. ఆమె ధరించే మిడ్డీలు చెడ్డీలు అతడి విమర్శకు గురవుతాయి. కథలో ఎక్కడైనా హుందాతనం అఘోరించిందా చెప్పండి సార్! ఇక అటు తర్వాత కూడా కథ మామూలే. హీరో కుటుంబానికీ, హీరోయిన్ కుటుంబానికీ మధ్య పాత కక్షలున్నట్టు ఇంటర్వెల్ పాయింట్. కొన్ని వందల సినీమాల్లో ఈ పాయింట్ నలిగీ నలిగీ చచ్చిందే కదండీ. మందుల దొంగకీ కోటీశ్వరుడి కుటుంబానికీ పాత కక్షలు. సెకండాఫ్‌లోనూ కథ యింతే. ఒక ప్రమాదంనుంచి హీరోయిన్‌ని రక్షిస్తాడు హీరో. లేదా మేనమామ కొడుకు జరప తలపెట్టిన రేప్

"బొత్తిగా చందమామ కథలు చెబుతారండీ. ఆరు కోట్ల రూపాయల బడ్జెట్. ఇలాంటి కథ పట్టుకుని షూటింగ్‌కి బయల్దేరామనుకోండి- ఇక అంతే సంగతులు!"
"కథ మరీ అంత దరిద్రంగా వుందా!"
"మహప్రభూ... దరిద్రం అనకండి. ఒక్క సీన్‌లో కూడా కారెక్టర్ ఎలివేట్ కాదండి!"

కార్యం నుండి ఆమెను కాపాడి దగ్గరైపోతాడు. చివరాఖరికి రేపిస్టూ, ఆమె తండ్రీ ఒకటైపోయి ఆమెకు రేపిస్ట్‌తో పెళ్లి ఖాయమైపోయింది. ఇక చూడండి సార్ విరహ గీతాలు. చివర్లో ఫైట్. నేల తరగతిలో ఎవర్నడిగినా ఇలాంటి కథలు కోకొల్లలుగా వినిపిస్తారు."

స్టార్ ప్రొడ్యూసర్ నుదురు ముడతలు పడింది.

"సంగమేష్‌తో ఒకసారి మాట్లాడతాను!" అన్నాడు చివరికి.

బాబూలాల్‌కి ఎక్కడో కాలింది. ఏమిటట? ఇతగాడికి అతగాడి మీద అంత నమ్మకమేమిటో- ముప్ఫయ్యేళ్ల సీనియర్‌తాను చెబుతూన్నా సరే తర్కిస్తాడేమిటి! నాన్సెన్స్...

"అలాగే సార్!" బాబూలాల్ బయటికి వెళ్లి వచ్చీ, "ఇప్పుడు టైం చాలదటండి సార్! వేరే సినీమా కంపెనీ వాళ్ళు రమ్మన్నారటండి. పేమెంట్ వుందటండి!" అన్నాడు.

స్టార్ ప్రొడ్యూసర్ మొహం కోపంతో ఎర్రబడటం బాబూలాల్‌కి తెలుస్తోంది. చాల సంతోషం కలిగింది. దరిమిలా బాబూలాల్ తిరిగొచ్చి తన కబురుకోసం ఎదురుచూస్తోన్న సంగమేష్‌కి పెదవి విరుపులతో ఏదో చెప్పి అతడ్ని వదిలించుకున్నాడు.

వెళ్లిపోయే ముందు సంగమేష్ కళ్లలో తీవ్రమైన నిరాశా నిస్పృహలూ, ఆవేదనా తరంగ వీచికలూ చూసి తనలోతానే ఎంతో సంతోషపడ్డాడు బాబూలాల్. రోజుకో ఇలాంటి వికెట్‌ను నేలకూల్చి సదరు వికెట్‌ను స్వగ్రామం చేర్చడంలో తనది అందెవేసిన చెయ్యిగా ఇండస్ట్రీలో చెప్పుకుంటారు. అది తన కీర్తికిరీటంలో మరో కలికి తురాయిగా రాణిస్తుంది.

తనని బాబూలాల్ వెళ్లిపొమ్మన్న వెంటనే ఎందుకు వెళ్లిపోవాలన్న తర్కం సంగమేష్‌లో ప్రారంభం కాలేదు కాని తర్వాత మాత్రం మొదలయ్యింది.

తాను చెప్పిన సినీమా కథ వాళ్లకి నచ్చలేదు. అంతవరకూ ఓ.కె. ఆ సంగతి తనకు తెలియపరచే విధానమంటూ ఒకటుంది. స్టార్ ప్రొడ్యూసర్‌కీ తనకీ మధ్య బాబూలాల్ ఒక అడ్డుగోడగా ఎందుకు నిలబడ్డాడు!

ఏమైతేనేం అదే సినీమా కథను పట్టుకుని నాలుగయిదు సినీమా కంపెనీలకు తిరిగాడు సంగమేష్. నాలుగు నెలల కఠోర శ్రమ తర్వాత కానీ అతడి సినీమా కథను ఒక కొత్త ప్రొడ్యూసర్ స్వీకరించలేదు.

కథా చర్చలు జరుగుతూన్న ఒక శుభ సమయంలో తన బావమరిది వస్తే అతడ్ని సినీమాకు తీసుకువెళ్లాడు. టైటిల్స్ అప్పటికే అయిపోవడంతో తెరమీద కథ మొదలయ్యింది.

నాలుగో సీన్ మొదలవుతూంటే సంగమేష్‌కి కళ్లు పచ్చబడ్డాయి. మస్తిష్కంలో ఒకటే ఆందోళన.

తాను బాబూలాల్‌కి చెప్పిన కథే అది. మక్కీకి మక్కీ. పక్కాగా అవే పాత్రలు సంభాషణలూ, మనస్తత్వాలూ దృశ్యాల వరస కూడా అదే!

సంగమేష్ ప్రస్తుతం అదే కథను లక్ష రూపాయలకు ఒక కొత్త ప్రొడ్యూసర్‌కి అమ్ముకుని వున్నాడు. లక్ష రూపాయలు హాంఫట్.

వెంటనే కొత్త నిర్మాతను కలుసుకున్నాడు సంగమేష్. బాబూలాల్ తన కథను అపహరించిన తీరును సోదాహరణంగా వివరించుకొచ్చాడు.

సదరు నిర్మాత సహృదయుడు. పరిశ్రమకు కొత్తవాడే అయినప్పటికీ ఆయన బాబూలాల్ గురించి బాగా విని వున్నాడు. సంగమేష్ ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితిని అర్థం చేసుకున్నాడు.

"మీరిచ్చిన అడ్వాన్స్ పదివేలూ...!" ఆయన చేతిలో కరెన్సీ నోట్ల కట్ట వుంచాడు సంగమేష్.

ఆయన నవ్వి, "మిస్టర్ సంగమేష్! డబ్బు వుంచండి.



వెళ్లిపోయే ముందు సంగమేష్ కళ్లలో తీవ్రమైన నిరాశా నిస్పృహలూ, ఆవేదనా తరంగ వీచికలూ చూసి తనలోతానే ఎంతో సంతోషపడ్డాడు బాబూలాల్. రోజుకో ఇలాంటి వికెట్‌ను నేలకూల్చి సదరు వికెట్‌ను స్వగ్రామం చేర్చడంలో తనది అందెవేసిన చెయ్యిగా ఇండస్ట్రీలో చెప్పుకుంటారు. అది తన కీర్తికిరీటంలో మరో కలికి తురాయిగా రాణిస్తుంది. తనని బాబూలాల్ వెళ్లిపొమ్మన్న వెంటనే ఎందుకు వెళ్లిపోవాలన్న తర్కం సంగమేష్‌లో ప్రారంభం కాలేదు కాని తర్వాత మాత్రం మొదలయ్యింది.

వేరే కథ ప్లాన్ చెయ్యండి" అన్నాడు.

మరో నెల తర్వాత ఆయన సంగమేష్ అందించిన స్క్రిప్ట్‌తో చిత్ర నిర్మాణం మొదలుపెట్టాడు కూడా.

ఇదంతా అలావుంచితే బాబూలాల్‌ని సంగమేష్ ఎందుకు కలుసుకున్నాడో తెల్సుకోవాలనుకుంటే ఫ్లాష్‌బాక్‌కి ఒక బిందువుపెట్టి వర్తమానానికి వచ్చెయ్యవలసిందే.

"వారంరోజులుగా మిమ్మల్ని కలవాలనుకుంటూంటే ఇంత కాలానికి సాధ్యపడింది" అన్నాడు సంగమేష్.

బాబూలాల్ ఇంకా ఆశ్చర్యంలోంచి తేరుకోలేదు.

"ఇంతసేపూ మీతో చెప్పిన కథ మీకు నచ్చితే ఒక్క పది వేలు ఇచ్చి తీసుకోండి."

"పదివేలా."

"మీరు ఏడెనిమిది లక్షలు చేసుకుంటారు. నాకా సంగతి బాగా తెలుసు!"

"ఆల్ రైట్!" ఆ కాగితాలు అందుకుని నోట్ల కట్ట అందించాడు బాబూలాల్.

"పాయింట్ మీకు నచ్చిందా!" అడిగాడు సంగమేష్.

సంతోషం అణచుకుంటూ అన్నాడు బాబూలాల్. "పరవాలేదు."

* * *

మూడు షెడ్యూల్స్‌లో రెండు షెడ్యూల్స్ విజయవంతంగా ముగిశాయి. మూడో షెడ్యూల్‌లో పాటల చిత్రీకరణ మాత్రమే మిగిలింది. పోస్ట్ ప్రొడక్షన్ సరేసరి.

టాకీ పార్ట్ చిత్రీకరణ పూర్తయ్యిన సందర్భంలో యూనిట్ మొత్తం ఆ రాత్రి మందులో మునిగిపోయింది.

బాబూలాల్ ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. పదివేల రూపాయలతో సంగమేష్ నుండి కొనుక్కున్న కథ తనకి పది లక్షల రూపాయలు సమకూర్చి పెట్టింది.

తనకి తెలుసు. ఏ కథనైనా ఆ కథ చెప్పేవాడు చెప్పాలి తప్ప సంగమేష్‌లాంటి ప్రతి బచ్చా కథ చెప్పేస్తే ఎక్కడవుతుంది! ఏమవుతుంది! స్టార్ ప్రొడ్యూసర్ అలాంటి వాడి మాట వింటాడా? తన వంటి సీనియర్ కథకుడు చెప్పాడు కాబట్టే తన కథ మీద ఆరు కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టాడు.

అంతా ఎందుకు? రెండు షెడ్యూల్స్ టాకీ ఖర్చు నాలుగూ యాభై దాటింది. ఇప్పటికే నైజాం మినహా ఎనిమిది కోట్ల రూపాయలు బిజినెస్సయ్యింది.

తెల్లవారి నాలుగయ్యింది. యూనిట్ మొత్తం ఫ్లాటయ్యింది.

మధ్యాహ్నం పన్నెండు గంటలకు బాబూలాల్‌కి మెలకువ వచ్చింది. ప్రొడక్షన్ కుర్రాడు కబురు తెచ్చాడు. ప్రొడ్యూసర్‌గారు అతడ్ని తమ యింటికి రమ్మని కబురు పంపించారు.

బాబూలాల్ చిటికె వేసి, "తర్వాతి పిక్చర్‌కి ప్రపోజల్ కాదు కదా!" అన్నాడు.

ప్రొడక్షన్ కుర్రాడి మొహంలో ఎలాంటి కళాకాంతులూ లేకపోవడం కూడా బాబూలాల్ తన సమరోత్సాహంలో పడిపోయి కనిపెట్టలేకపోయాడు.

"రేపు రిలీజయ్యే పిక్చర్ కథతో నాచేత పిక్చర్ మొదలుపెట్టిస్తావా!" అడిగాడు ప్రొడ్యూసర్ (స్టార్).

"ఏమిటి సార్!" అడిగాడు బాబూలాల్.

"మనం ఖర్చుపెట్టిన డబ్బంతా... ఛఛ... నీ కథ మీద ఎందుకు... అసలా కథ నీకెక్కడిది!" ఆవేశంతో వణికిపోయాడు స్టా.ప్రొ.

బాబూలాల్‌కి నోటి మాటా కంటి చూపూ పడిపోయాయి. తీరా అవి రెండూ సమకూర్చుకునేటప్పటికి ప్రొడ్యూసర్ బావమరదులూ, అన్నదమ్ములూ స్టంట్ మాస్టర్లయ్యిపోయి సరుగుడు దుంగలందుకుని గొడ్డును బాదినట్టు బాబూలాల్‌ని బాదడం మొదలుపెట్టారు.

పనిమాలా సంగమేష్ తనని వెతుక్కుంటూ ఎందుకొచ్చి తనకీ కథ ఎందుకమ్మాడో ఒక మెరుపులాగా అతడికి తోచింది.

తోచి ఏం లాభం! సంగమేష్‌ను ఎక్కడా సీన్‌లో వుంచలేదు తాను. అతడి శరీరం అప్పటికే బోన్‌లెస్ చికెన్ మాదిరి తయారవుతోంది స్టంట్ వీరుల కృషితో.

★